# సాక్షి స్కూల్ ఆఫ్ జర్నలిజం

Sakshi School of Journalism

**2016**

## పేపర్ -I

సమయం: 2:30 గంటలు | మార్కులు: 120

| హాల్ టికెట్ నం: | సిరీస్ | A |
|---|---|---|

## సూచనలు

1. ఇన్విజిలేటర్లు చెప్పిన తరవాతే ఈ ప్రశ్నపత్రాన్ని తెరవాలి. పరీక్ష హాల్లో సెల్‌ఫోన్ స్విచాఫ్ చేయండి. చూసి రాసినా, పరీక్ష హాలులోని వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించినా పరీక్ష రాయడానికి అనర్హులు.

2. ప్రశ్నపత్రం తీసుకున్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు ఉన్న భాగంలో మీ హాల్‌టికెట్ నంబరు తప్పనిసరిగా వేయాలి. ప్రశ్నపత్రంలో అన్ని పేజీలూ సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోండి. ఏదైనా పేజీగానీ, ప్రశ్నగానీ అచ్చు కాకపోతే ప్రశ్నపత్రాన్ని ఇన్విజిలేటర్‌కు ఇచ్చి మరొకటి తీసుకోండి.

3. ప్రశ్నపత్రం మీద అభ్యర్థులు ఎలాంటి రాతలూ రాయకూడదు. సమాధానాలను **OMR** షీటులోనే రాయాలి.

4. సమాధానాలు గుర్తించేముందు... **OMR** షీటులో ఉన్న సూచనలన్నీ జాగ్రత్తగా చదవండి. వృత్తాలను పెన్సిల్‌తో సరిగ్గా పూరించండి.

5. మీ ప్రశ్నపత్రం సిరీస్‌ని ( **A** లేదా **B** లేదా **C** లేదా **D** ) **OMR** షీటు బాక్స్‌లో స్పష్టంగా తప్పని సరిగా రాయండి.

6. **OMR** షీటులో మీరు సంతకం చేయాలి. ఇన్విజిలేటర్‌తో కూడా తప్పనిసరిగా సంతకం చేయించుకోవాలి.

7. ఇది జ్ఞాపకశక్తికి మాత్రమే పరీక్ష కాదు.. ఆలోచనా శక్తి, విశ్లేషణ, వేగం... ఇలా అన్ని కోణాల్లోనూ అభ్యర్థిని పరీక్షించడం జరుగుతుంది.

8. నిర్దేశిత పరీక్షా సమయం పూర్తికాకుండా పరీక్షగదిని విడిచిపెట్టి వెళ్లేందుకు అభ్యర్థిని అనుమతించరు.

9. పరీక్ష అయిపోయిన తరవాత **OMR** షీటును ఇన్విజిలేటర్‌కి ఇచ్చేయాలి. ప్రశ్నపత్రం మీరు తీసుకెళ్లవచ్చు.

# ROUGH WORK

1. భారత అణుశక్తి సంఘం ప్రస్తుత చైర్మన్?
ఎ) వి.కె. సారస్వత్ బి) ఆర్.కె. సిన్హా
సి) శేఖర్ బసు డి) అవినాశ్ చందర్

2. 2015 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి పొందిన నేషనల్ డైలాగ్ క్వార్టెట్ ఏ దేశానికి చెందిన సంస్థ?
ఎ) ఈజిప్ట్ బి) సిరియా
సి) టునీషియా డి) లిబియా

3. 2016 జనవరిలో ప్రవాసీ భారతీయ దివస్ ఏ నగరంలో జరిగింది?
ఎ) గాంధీనగర్ బి) హైదరాబాద్
సి) శ్రీనగర్ డి) న్యూఢిల్లీ

4. కింది వాటిలో చైనా కరెన్సీ ఏది?
ఎ) ఎన్ బి) వన్
సి) యువాన్ డి) పెసో

5. ప్రస్తుత కేంద్ర కేబినెట్ సెక్రెటరీ ఎవరు?
ఎ) రతన్ వతల్ బి) ప్రదీప్ కుమార్ సిన్హా
సి) రాజీవ్ మెహర్షి డి) అశోక్ శ్రీధరన్

6. జీ-4 దేశాల్లో సభ్యత్వం లేనిదేది?
ఎ) బ్రెజిల్ బి) భారత్
సి) జర్మనీ డి) చైనా

7. లండన్‌లోని బి.ఆర్.అంబేడ్కర్ భవనాన్ని కొనుగోలు చేసిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) ఉత్తరప్రదేశ్
సి) పశ్చిమ బెంగాల్ డి) రాజస్థాన్

8. ఇటీవల ఏ దేశంలో మహిళలు తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు?
ఎ) ఇరాన్ బి) సౌదీ అరేబియా
సి) యూఏఈ డి) కువైట్

9. 2016 జనవరిలో ఎంతమందికి పద్మశ్రీ అవార్డులను ప్రకటించారు?
ఎ) 80 బి) 81
సి) 83 డి) 78

10. పన్నెండో పంచవర్ష ప్రణాళికా కాలం?
ఎ) ఏప్రిల్ 1, 2011 - మార్చి 31, 2016
బి) ఏప్రిల్ 1, 2012- మార్చి 31, 2020
సి) ఏప్రిల్ 1, 2013 - మార్చి 31, 2018
డి) ఏప్రిల్ 1, 2015 - మార్చి 31, 2020

11. వెనుకబడిన తరగతుల కోసం మండల్ కమిషన్ ఏర్పాటు చేసిన సంవత్సరం?
ఎ) 1976 బి) 1979 సి) 1987 డి) 1996

12. రాజ్యాంగ దినోత్సవం(సంవిధాన్ దివస్) దేశంలో ఏ రోజు జరుపుకుంటారు?
ఎ) ఆగస్ట్ 15 బి) జనవరి 26
సి)నవంబర్ 26 డి) ఏప్రిల్ 14

13. ఆంధ్రా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ సమావేశం 1936 జనవరి 29న ఎక్కడ నిర్వహించారు?
ఎ) కాకినాడ బి) అనంతపురం
సి) గుడివాడ డి) మచిలీపట్నం

14. కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న తెలుగు రచయిత్రి?
ఎ) ఓల్గా బి) కె. రామలక్ష్మి
సి) యద్దనపూడి సులోచనారాణి
డి) రంగనాయకమ్మ

15. 2015 నవంబర్ 19న రెండో విపత్తు నిర్వహణ సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) జెనీవా బి) విశాఖపట్నం
సి) హైదరాబాద్ డి) లండన్

16. ఇటీవల భారత పౌరసత్వం దక్కించుకున్న పాకిస్థాన్ గాయకుడు?
ఎ) అద్నాన్ సమీ బి) ఆతిఫ్ అస్లాం
సి) షాన్ డి) హనీ సింగ్

17. ఇటీవల మరణించిన కవి, విమర్శకుడు?
ఎ) అద్దేపల్లి రామమోహనరావు
బి) దాశరథి కృష్ణమాచార్యులు
సి) మొక్కపాటి నరసింహశాస్త్రి
డి) త్రిపురనేని రామస్వామి

18. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల ఫ్లెమింగో పక్షుల పండుగ ఎక్కడ నిర్వహించింది?
ఎ) ప్రకాశం జిల్లా
బి) కృష్ణా జిల్లా
సి) తూర్పుగోదావరి జిల్లా
డి) నెల్లూరు జిల్లా

19. వంద శాతం ప్రాథమిక విద్యను సాధించిన మొదటి రాష్ట్రం?
ఎ) కేరళ బి) హరియాణా
సి) తమిళనాడు డి) తెలంగాణ

20. 2016లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ఏ దేశంలో జరుగుతుంది?
ఎ) దక్షిణాఫ్రికా బి) రష్యా
సి) భారత్ డి) చైనా

21. 51వ జ్ఞానపీఠ్ సాహిత్య పురస్కారాన్ని ఎవరికి ప్రకటించారు?
ఎ) రఘువీర్ చౌధరీ బి) పన్నాలాల్ పటేల్
సి) ప్రతిభా రే డి) వీరప్ప మొయిలీ

22. 2016 జనవరిలో కేంద్ర ముఖ్య సమాచార కమిషనర్ (సీఐసీ)గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) శరత్ సభర్వాల్ బి) ఆర్.కె. మాథుర్
సి) ఎల్.సి. గోయల్ డి) ఆర్.సి. తాయల్

23. 2015 సంవత్సరానికి రామన్ మెగసేసే అవార్డు ఎవరికి లభించింది?
ఎ) కైలాష్ సత్యార్థి బి) అన్షు గుప్తా
సి) అన్నా హజారే డి) కిరణ్ బేడీ

24. శామ్ పిట్రోడా ఏ రాష్ట్ర ప్రభుత్వానికి సాంకేతిక సలహాదారుడిగా నియమితులయ్యారు?
ఎ) ఒడిషా బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) పశ్చిమ బెంగాల్

25. 2016 రిపబ్లిక్ దినోత్సవానికి ఏ దేశాధ్యక్షుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు?
ఎ) యూఎస్ఏ బి) ఫ్రాన్స్
సి) దక్షిణ కొరియా డి) ఇండోనేషియా

26. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ నివేదిక ప్రకారం భారత్‌లో అత్యధిక పెట్టుబడులు పెట్టిన దేశం ?
ఎ) మారిషస్ బి) అమెరికా
సి) కెనడా డి) సింగపూర్

27. గుంటూరు కేసరిగా ప్రసిద్ధిచెందినవారు?
ఎ) నడింపల్లి నరసింహారావు
బి) టంగుటూరి ప్రకాశం పంతులు
సి) న్యాయపతి సుబ్బారావు
డి) కొండా వెంకటప్పయ్య

28. తెలంగాణ సరిహద్దు గాంధీ ఎవరు?
ఎ) బొమ్మకంటి సత్యనారాయణ
బి) జమలాపురం కేశవరావు
సి) పండిత నరేంద్రజీ
డి) బి.ఎన్. వెంకట్రావు

29. ఖజురహో దేవాలయ దాతలెవరు?
ఎ) గూర్జర ప్రతీహారులు
బి) చందేలా రాజులు
సి) పారమారులు డి) చాళుక్యులు

30. హరప్పా నగరం ఏ నది ఒడ్డున ఉంది?
ఎ) జీలం బి) చీనాబ్
సి) సింధు డి) రావి

31. మగధ సామ్రాజ్యపు ప్రాచీన రాజధాని ఏది?
ఎ) రాజగృహం బి) పాటలీపుత్రం
సి) కొసల డి) నలంద

32. మహాభారతంలో సర్పయాగం చేసిందెవరు?
ఎ) పరీక్షిత్తు
బి) ధర్మరాజు
సి) జనమేజయుడు
డి) పాండురాజు

33. రావణుడి దగ్గరికి రాముడు ఎవరిని రాయబారిగా పంపాడు?
ఎ) హనుమంతుడు బి) సుగ్రీవుడు
సి) వాలి డి) అంగదుడు

34. ఘటోత్కచుడి తల్లి ఎవరు?
ఎ) విళంబి　　బి) హిడింబి
సి) హేవిళంబి　　డి) మాద్రి

35. బమ్మెర పోతన ఏ శతాబ్దివాడు?
ఎ) 13వ శతాబ్ది　　బి) 14వ శతాబ్ది
సి) 15వ శతాబ్ది　　డి) 12వ శతాబ్ది

36. మహాభారతంలో తిక్కన తెనిగించిన పర్వాలెన్ని?
ఎ) 10　　బి) 12
సి) 15　　డి) 13

37. సంస్కృత పంచతంత్ర గ్రంథ రచయిత?
ఎ) చిన్నయసూరి　　బి) వీరేశలింగం
సి) విష్ణుశర్మ　　డి) నారాయణశర్మ

38. అల్లసాని పెద్దన రచించిన ప్రబంధం?
ఎ) మనుచరిత్ర
బి) వసుచరిత్ర
సి) పారిజాతాపహరణం
డి) కళాపూర్ణోదయం

39. 'కొడవటిగంటి' రాసిన 'అంపకాలు' ఏ ప్రక్రియ?
ఎ) కథానిక　　బి) వ్యాసం
సి) గల్పిక　　డి) చిన్నకథ

40. కన్యాశుల్కం నాటకకర్త?
ఎ) కాళ్లకూరి నారాయణరావు
బి) గురజాడ అప్పారావు
సి) చిలకమర్తి
డి) పానుగంటి

41. కందుకూరి వీరేశలింగం సంపాదకత్వంలో వెలువడిన పత్రిక?
ఎ) వివేకవర్ధిని　　బి) భారతి
సి) ప్రగతి　　డి) ఉదయిని

42. గాథా సప్తశతి రాసిందెవరు?
ఎ) హాలుడు　　బి) కల్హణుడు
సి) బిల్హణుడు　　డి) శంతనుడు

43. ఆంధ్రుల సాంఘిక చరిత్ర రాసిందెవరు?
ఎ) కందుకూరి వీరేశలింగం
బి) సురవరం ప్రతాపరెడ్డి
సి) గిడుగు రామ్మూర్తి
డి) వేటూరి ప్రభాకర శాస్త్రి

44. చిల్లర దేవుళ్ళు నవలా రచయిత ఎవరు?
ఎ) కాళోజీ నారాయణరావు
బి) దాశరథి కృష్ణమాచార్య
సి) దాశరథి రంగాచార్య
డి) మాదిరాజు రంగారావు

45. కేఎన్‌వై పతంజలి రాసిన నవల?
ఎ) ఓ దయ్యం ఆత్మకథ
బి) ముళ్ళపాన్పు
సి) రాజుగారి భార్య
డి) పతంజలి భాష్యం

46. శ్రీశ్రీ మహాప్రస్థానం ముందుమాటకు చలం పెట్టిన శీర్షిక ఏమిటి?
ఎ) యోగ్యతా పత్రం　　బి) ప్రశంసా పత్రం
సి) ప్రశస్తి పత్రం　　డి) కీర్తి పతాక

47. 'సాక్షి' వ్యాసాలు ఎవరు రాశారు?
ఎ) కేఎన్‌వై పతంజలి
బి) కె. రామచంద్రమూర్తి
సి) చిలకమర్తి లక్ష్మీ నరసింహం
డి) పానుగంటి లక్ష్మీ నరసింహారావు

48. గగన కుసుమం అనే జాతీయానికి అర్థం?
ఎ) అసాధ్యుడు　　బి) అసాధ్యం
సి) సులభం　　డి) నింగిలో పువ్వు

49. కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువే అనే వాక్యం?
ఎ) జాతీయం　　బి) సామెత
సి) పొడుపు కథ　　డి) సమస్య

50. తెలుగులో తొలి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత?
ఎ) డా. సి.నారాయణరెడ్డి
బి) డా. పుట్టపర్తి నారాయణాచార్యులు

సి) కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ
డి) డా. రావూరి భరద్వాజ

51. రాయలవారి భువన విజయంలో కవులు?
ఎ) కవిత్రయం బి) అష్టదిగ్గజాలు
సి) నవరత్నాలు డి) సప్తమాణిక్యాలు

**52. The teacher always answers the students' questions.(Into passive)**
a) The students' questions are always answered by the teacher.
b) The students' questions always answered the teacher.
c) The teacher answered always the students' questions.
d) The teacher answer always the students' questions.

**53. She faxed her application for a new job.(Into passive)**
a) The application for a new job was faxed by her.
b) The application for a new job faxed by her.
c) She was faxed by her applica tion for a new job
d) A new job was faxed by her application.

**54. No one-------------to my sales ad last week.**
a) respond b) responds
c) responded d) responding

**55. The team-------------their victory tomorrow.**
a) was celebrating
b) will celebrate
c) celebrated
d) celebrating

**56. She was born-----2004**
a) at b) on
c) in d) since

**57. I waited-----the last minute.**
a) for b) until
c) to d) in

**58. The parade will start-------the mayor arrives.**
a) as soon as b) as long as
c) until d) since

**59. The teacher is angry -------Ravi.**
a) of b) upon
c) with d) on

**60. He is writing to make a conces-sion-------- the demands of his empoyees.**
a) for b) on
c) with d) to

**61. The price situation continues to be worrisome ----------- strong growth in production.**
a) despite b) instead of
c) inspite d) although

62. కేంద్ర ప్రభుత్వానికి అధిక రాబడినిచ్చే పన్ను?
ఎ) ఆదాయపు పన్ను
బి) సంపదపన్ను
సి) మూలధన రాబడి పన్ను
డి) కార్పొరేషన్ పన్ను

63. ఐఎంఎఫ్ కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) వాషింగ్టన్ బి) న్యూయార్క్
సి) పారిస్ డి) లండన్

64. ఏ పథక పరిశోధనకు మిషిగన్ యూనివర్సిటీ 50 వేల డాలర్లు మంజూరు చేసింది?
ఎ) మిషన్ కాకతీయ బి) భగీరథ
సి) షాదీ ముబారక్ డి) ఆసరా

65. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండో విడతగా 2015లో ఎన్ని కరువు మండలాలను ప్రకటించింది ?
ఎ) 153 బి) 163
సి) 173 డి) 183

66. జీకా వైరస్ పేరుకు మూలం?
ఎ) జీకానది బి) జీకా అడవి
సి) జీకా కోతి డి) జీకా చింపాంజీ

67. ఏ దేశం సహకారంతో తమిళనాడులోని కూడం కుళంలో భారత్ రెండు అణు రియాక్టర్లను నిర్మించింది?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్
సి) అమెరికా డి) ఆస్ట్రేలియా

68. పూర్తి దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం?
ఎ) ధ్రువ్ బి) అరిహంత్
సి) తేజస్ డి) అస్త్ర

69. హిగ్స్ బోసన్ పేరుతో ఇటీవల కనుగొన్న కణం ఏది?
ఎ) జీవకణం బి) దైవకణం
సి) వృక్షకణం డి) శిలాజ కణం

70. గురుత్వాకర్షణ తరంగాలను ఇటీవల నిర్ధారించ డానికి మూలమైన సిద్ధాంతం ఎవరిది?
ఎ) న్యూటన్ బి) జగదీష్ చంద్రబోస్
సి) ఎడిసన్ డి) ఐన్‌స్టీన్

71. కంప్యూటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) బిల్‌గేట్స్ బి) స్టీవ్ జాబ్స్
సి) చార్లెస్ బాబేజ్ డి) మార్క్ జుకర్‌బర్గ్

72. సూక్ష్మీకరించిన హైడ్రోజన్ బాంబును 2016 జనవరి 6న పరీక్షించినట్లు ప్రకటించిన దేశం?
ఎ) దక్షిణ కొరియా బి) ఇజ్రాయెల్
సి) ఉత్తర కొరియా డి) ఇరాక్

73. మన రాజ్యాంగంలో పత్రికా స్వేచ్ఛ ఏ అధికరణం కిందకు వస్తుంది?
ఎ) 21(ఎ) బి) 19 (1) (ఎ)
సి) 42 డి) 14

74. మేయర్ ఎన్నిక ఏ విధంగా జరుగుతుంది?
ఎ) ప్రత్యక్షంగా బి) పరోక్షంగా
సి) రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో
డి) ఎన్నికల సంఘం నిర్ణయించిన పద్ధతిలో

75. ఎర్రకోటపై ప్రధానమంత్రి హోదాలో జాతీయ జెండాను ఎగరవేయని ప్రధాని ఎవరు?
ఎ) హెచ్‌డీ దేవెగౌడ
బి) చంద్రశేఖర్
సి) ఐ.కె.గుజ్రాల్
డి) పి.వి.నరసింహారావు

76. రాజ్యాంగం ప్రకారం కింది వారిలో ఎవరు రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయ సలహాదారుగా ఉంటారు?
ఎ) పబ్లిక్ ప్రాసిక్యూటర్
బి) సొలిసిటర్ జనరల్
సి) అడ్వకేట్ జనరల్
డి) అటార్నీ జనరల్

77. భారత రాజ్యాంగంలోని 21వ అధికరణ దేని గురించి తెలుపుతుంది?
ఎ) ఆస్తిహక్కు
బి) జీవించే హక్కు
సి) విచారణ లేకుండా ప్రభుత్వ ఉద్యోగులను తొలగించడం
డి) ఆర్డినెన్స్ జారీ చేయడంలో రాష్ట్రపతి అధికారం

78. భారతీయ న్యాయవ్యవస్థలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం ప్రవేశపెట్టినపుడు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
ఎ) ఎం.హిదాయతుల్లా
బి) ఎం.ఎం.అహ్మది
సి) ఎ.ఎస్. ఆనంద్
డి) పి.ఎన్.భగవతి

79. ప్రస్తుత తెలంగాణ కేబినెట్‌లో సభ్యునిగా ఉన్న ఎమ్మెల్యే 2009 ఎన్నికల తర్వాత ఏర్పడిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలోనూ పనిచేశారు. ఆయన పేరేంటి?
ఎ) జూపల్లి కృష్ణారావు
బి) తుమ్మల నాగేశ్వరరావు
సి) ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి
డి) జోగు రామన్న

80. ఇటీవల కన్నుమూసిన జమ్మూ కశ్మీర్ ముఖ్య మంత్రి ముఫ్తీ మహ్మద్ సయీద్ ఏ పార్టీ నేత?
ఎ) నేషనల్ కాన్ఫరెన్స్ బి) కాంగ్రెస్
సి) పీడీపీ డి) బీజేపీ

81. సీపీఐ(మావోయిస్ట్) జాతీయ కార్యదర్శి ఎవరు?
ఎ) ముప్పాళ్ల లక్ష్మణరావు
బి) మల్లోజుల వేణుగోపాల్
సి) కటకం సుదర్శన్
డి) ప్రశాంత్‌బోస్

82. ఒక పార్టీలో విలీనమయ్యే మరో పార్టీకి చెందిన చట్టసభ సభ్యుల్లో ఎంత మంది ఆ ప్రతిపాదనకు మద్దతు పలకాలి?
ఎ) మూడింట రెండు వంతులు
బి) సగం మంది
సి) అందరూ
డి) 80 శాతం

83. తెలంగాణలో వైఎస్సార్ కాంగ్రెస్ గెలుచుకున్న లోక్ సభ స్థానం ఏది?
ఎ) చేవెళ్ల బి) మల్కాజిగిరి
సి) ఖమ్మం డి) భువనగిరి

84. ఆంధ్రప్రదేశ్‌లో తాలూకాలు, ఫిర్కాలను రద్దుచేసి దానిస్థానంలో మండల విధానం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి
బి) ఎన్.టి. రామారావు
సి) మర్రి చెన్నారెడ్డి
డి) నాదెండ్ల భాస్కరరావు

85. దక్షిణ భారతదేశంలో మొదటి మహిళా ముఖ్యమంత్రి?
ఎ) లక్ష్మీపార్వతి బి) జానకీ రామచంద్రన్
సి) సరోజినీదేవి డి) జె. జయలలిత

86. సుప్రీంకోర్టులోని ఇద్దరు తెలుగు జడ్జీలు జాస్తి చలమేశ్వర్, ఎన్ వెంకటరమణ ఒకే జిల్లాకు చెందిన వారు. ఆ జిల్లా పేరేంటి?
ఎ) నెల్లూరు బి) కర్నూలు
సి) కృష్ణా డి) పశ్చిమ గోదావరి

87. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
ఎ) హెచ్ఎల్ దత్తు
బి) టీఎస్ ఠాకూర్
సి) ఆర్ఎం లోధా
డి) ఎస్‌హెచ్ కపాడియా

88. అక్కినేని నాగేశ్వరరావు పొందిన అత్యున్నత సినీ పురస్కారం ఏది?
ఎ) రఘుపతి వెంకయ్య అవార్డు
బి) ఫిలింఫేర్ అవార్డు
సి) దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు
డి) నంది అవార్డు

89. ఆస్కార్ అవార్డు గెల్చుకున్న భారత సినీ సంగీత దర్శకుడు?
ఎ) ఇళయ రాజా
బి) ఎంఎస్ విశ్వనాథన్
సి) యువన్ శంకర్‌రాజా
డి) ఏఆర్ రెహమాన్

90. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌కు భారత రత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఏది?
ఎ) నెహ్రూ ప్రభుత్వం
బి) ఇందిరాగాంధీ సర్కారు
సి) వీపీ సింగ్ ప్రభుత్వం
డి) పీవీ నరసింహారావు సర్కారు

91. అండర్-19 క్రికెట్ జట్టు కోచ్ ఎవరు?
ఎ) సౌరవ్ గంగూలీ బి) రవిశాస్త్రి
సి) రాహుల్ ద్రవిడ్ డి) సందీప్ పాటిల్

92. 2015 నవంబర్‌లో మకావు ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఎవరు సాధించారు?
ఎ) సైనా నెహ్వాల్
బి) పి.వి.సింధు
సి) కరోలినా మారిన్
డి) అశ్విని పొన్నప్ప

93. ఐసీసీ వన్డే ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఎవరికి లభించింది?
ఎ) స్టీవ్ స్మిత్ బి) ఆరోన్ ఫించ్

సి) బ్రెండన్ మెక్‌కల్లమ్
డి) ఎ.బి. డివిల్లియర్స్

94. విజయ్ హజారే క్రికెట్ ట్రోఫీని ఇటీవల ఏ జట్టు గెలుచుకుంది?
ఎ) తమిళనాడు బి) గుజరాత్
సి) కర్ణాటక డి) ఢిల్లీ

95. యునిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఎంపికైన టెన్నిస్ క్రీడాకారుడు?
ఎ) నొవాక్ జొకోవిచ్ బి) రఫెల్ నాదల్
సి) ఆండీ ముర్రే డి) రోజర్ ఫెదరర్

96. 2016 జనవరిలో పద్మ విభూషణ్ అవార్డు కింది వారిలో ఎవరికి లభించింది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సానియా మీర్జా
సి) ఇందు జైన్ డి) వి. శాంత

97. నీటితో కడిగినా పాడవని మొబైల్ స్మార్ట్‌ఫోన్‌ను ఇటీవల ఏ దేశ శాస్త్రవేత్తలు రూపొందించారు?
ఎ) ఇండియా బి) రష్యా
సి) జపాన్ డి) ఫ్రాన్స్

98. సాక్షి దినపత్రిక ఎడిట్ పేజీలో ప్రచురించే 'కొత్త కోణం' కాలమ్ రచయిత ఎవరు?
ఎ) మల్లెపల్లి లక్ష్మయ్య
బి) దేవులపల్లి అమర్
సి) గొల్లపూడి మారుతీరావు
డి) శ్రీరమణ

99. ప్రఖ్యాత జర్నలిస్టు శేఖర్ గుప్తా ప్రతి శనివారం సాక్షిలో రాసే కాలమ్ పేరేంటి?
ఎ) అభిప్రాయం బి) జాతి హితం
సి) విశ్లేషణ డి) రెండో మాట

100. ఎన్డీటీవీ స్థాపకుల్లో ప్రముఖుడు?
ఎ) రాజ్‌దీప్ సర్దేశాయ్
బి) ప్రణయ్ రాయ్
సి) ఆర్ణబ్ గోస్వామి
డి) కరణ్ థాపర్

101. నార్ల వెంకటేశ్వరరావు ఏ తెలుగు దినపత్రిక స్థాపక సంపాదకుడు?
ఎ) ఆంధ్రప్రభ బి) ఈనాడు
సి) ఆంధ్రజ్యోతి డి) ఆంధ్రపత్రిక

102. సీఎన్ఎన్ ఏ దేశానికి చెందిన మీడియా సంస్థ?
ఎ) అమెరికా బి) ఇంగ్లండ్
సి) ఫ్రాన్స్ డి) జర్మనీ

103. భారత దేశంలో పేపర్ మిల్లులు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) ఉత్తర ప్రదేశ్
బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్
డి) గుజరాత్

104. లోకమాన్య తిలక్ జాతీయ అవార్డును ఏ రంగంలో ఇస్తారు?
ఎ) జర్నలిజం బి) సాహిత్యం
సి) ప్రజాసేవ డి) సైన్స్

105. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్?
ఎ) వి. వాసుదేవ దీక్షితులు
బి) అల్లం నారాయణ
సి) పొత్తూరి వెంకటేశ్వరరావు
డి) ఐ. వెంకట్రావు

106. ఇటీవల 'ఇండ్ పే' మొబైల్ యాప్‌ను ప్రారంభించిన బ్యాంక్?
ఎ) ఎస్‌బీఐ
బి) ఇండియన్ బ్యాంక్
సి) ఐఓబీ
డి) ఐసీఐసీఐ

107. 61వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో ఉత్తమ చిత్రం అవార్డు గెల్చుకున్న చిత్రం?
ఎ) ఫితూర్
బి) బాజీరావ్ మస్తానీ
సి) సనమ్ తేరీ కసమ్
డి) ఎయిర్ లిఫ్ట్

108. ఇటీవల ఏ రాష్ట్రంలో షీ ఆటోలు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ బి) ఆంధ్రప్రదేశ్
సి) తమిళనాడు డి) గోవా

109. ఈ కింది వానిలో ప్రభుత్వ రంగ బ్యాంక్‌ను గుర్తించండి.
ఎ) ఐసీఐసీఐ
బి) యాక్సిస్ బ్యాంక్
సి) భారతీయ మహిళా బ్యాంక్
సి) మహవీర్ బ్యాంక్

110. ఫ్లిప్‌కార్ట్ 2015 అక్టోబర్ 30న అతి పెద్ద సెంటర్ ను ఏ నగరంలో ప్రారంభించింది?
ఎ) బెంగళూరు
బి) హైదరాబాద్
సి) చెన్నై
డి) విజయవాడ

111. 2015 సంవత్సరానికి మ్యాన్ బుకర్ ప్రైజ్ ఏ రచయితకు లంభించింది?
ఎ) సంజీవ్ సహోతా
బి) టామ్ మెక్‌కార్తీ
సి) మార్లోన్ జేమ్స్
డి) రిచర్డ్ ఫ్లనాగన్

112. జనవరిలో ఆత్మహత్య చేసుకున్న పీహెచ్‌డీ విద్యార్థి రోహిత్ వేముల ఏ విద్యార్థి సంఘం సభ్యుడు?
ఎ) ఏఐఎస్ఫ్
బి) ఎస్ఎఫ్ఐ
సి) అంబేద్కర్ విద్యార్థి సంఘం
డి) పీడీఎస్‌యూ

113. కథకళి నృత్యం ఏ రాష్ట్రానికి చెందినది?
ఎ) కర్ణాటక బి) కేరళ
సి) గోవా డి) మణిపూర్

114. ఆధునిక నగరం నోయిడా ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) ఢిల్లీ బి) పంజాబ్
సి) హరియాణా డి) ఉత్తరప్రదేశ్

115. పాకిస్థాన్ జనాభాలో సగానికి పైగా ఉన్న రాష్ట్రం ఏది?
ఎ) సింధ్ బి) పంజాబ్
సి) బలూచిస్థాన్ డి) ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా

116. నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు ఎవరు?
ఎ) నరేంద్ర మోదీ
బి) అరవింద్ పనగాడియా
సి) అరుణ్ జైట్లీ
డి) అరవింద్ సుబ్రమణ్యన్

117) రిలయన్స్ గ్రూప్ స్థాపకుడు ధీరూభాయ్ అంబానీకి ఇటీవల కేంద్ర సర్కారు ప్రకటించిన అవార్డు ఏది?
ఎ) పద్మశ్రీ
బి) పద్మభూషణ్
సి) పద్మ విభూషణ్
డి) భారత రత్న

118) న్యూఢిల్లీ జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు కన్హయ్యా కుమార్ ఏ విద్యార్థి సంఘానికి చెందిన నాయకుడు?
ఎ) ఏఐఎస్ఏ
బి) ఏఐఎస్ఎఫ్
సి) ఎస్ఎఫ్ఐ
డి) ఎన్ఎస్‌యూఐ

119. అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడుంది?
ఎ) జెనీవా
బి) న్యూయార్క్
సి) వాషింగ్టన్ డీసీ
డి) ద హేగ్

120. దాస్ కేపిటల్ రాసిందెవరు?
ఎ) స్టాలిన్
బి) కార్ల్‌మార్క్స్
సి) లెనిన్
డి) మావో

# ROUGH WORK